ప్రయోజనాలు ప్రజలకు తెలపండి

● బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు

రాంనగర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం నూతనంగా జీఎస్టీ ధరలను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయంతో కలిగే ప్రయోజనాలను పార్టీ శ్రేణులు ప్రజలకు తెలియజేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ బలం మరింత పెరిగేందుకు దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నూతన రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి గురువారం ఆయన నియామక పత్రం అందజేశారు. గతంలో ఉన్న జీఎస్టీ స్లాబ్ అన్నింటినీ తొలగించి ప్రస్తుతం 5 శాతం 18 శాతం మాత్రమే కొనసాగిస్తోందని రామచందర్‌రావు అన్నారు. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలకు అనేక ప్రయోజనాలు కలుగుతున్నాయన్నారు.

రైల్వే ప్రయాణికురాలి బంగారు ఆభరణాలు, నగదు చోరీ

బర్కత్‌పుర, సెప్టెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): రైలు ప్రయాణికురాలి బంగారు ఆభరణాలు, నగదు తస్కరించారు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. మహేంద్రాహిల్స్‌కు చెందిన బండారి అంకిత(41) కాచిగూడకు రావడానికి బిక్కనూర్ - కాచిగూడ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌రైలు అకోలాలో ఎక్కింది. కామారెడ్డి రైల్వే స్టేషన్ సమీపంలో ఆమె హ్యాండ్ బ్యాగ్ చోరీ అయ్యింది. ఇందులో 45గ్రాముల బంగారు ఆభరణాలు, 25 వేల రూపాయల నగదు, ఆధార్‌కార్డు, డెబిట్ కార్డులున్నాయి. గురువారం కాచిగూడ రైల్వే పీఎస్‌లో ఆమె ఫిర్యాదు చేశారు. తదుపరి విచారణ కోసం నిజామాబాద్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు సీఐ ఎల్లప్ప తెలిపారు.

ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్‌గా గుంటి నగేష్

బర్కత్‌పుర, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 27న జరగనున్న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్ గా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాజకీయ చైర్మన్ గుంటి నగేష్ నియమితులయ్యారు. తనను వైస్ చైర్మన్‌గా నియమించినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు నగేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

కన్వీనర్‌గా దేవదాసు

చిక్కడపల్లి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): తెలగాణ ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని అధికారికంగా నిర్వహించే ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా చేనేతవర్గాల చైతన్యవేదిక జాతీయ అధ్యక్షుడు చిక్కాదేవదాసు నియమితులయ్యారు. చిక్కడపల్లికి చెందిన వాసి కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

చిక్కడపల్లి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పేదప్రజలు ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డా. కె. లక్ష్మణ్ అన్నారు. పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఉచిత కంటి వైద్యశిబిరాన్ని గాంధీనగర్ డివిజన్ వీవీ గిరినగర్‌లో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కంటి వైద్యశిబిరాన్ని ప్రారంభించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు. బీజేపీ నేతలు ఎ. వినయ్‌కుమార్, పూస రాజు, రమేష్‌రామ్, నవీన్‌కుమార్, రత్నసాయిచంద్, దామోదర్, శ్రీకాంత్, ఉమేష్, ఆనంద్‌రావు, సాయికుమార్, సాయియాదవ్, విజయలక్ష్మి, సంధ్యారాణి, వైద్యులు శ్రీరామ్, అవినాష్, కీర్తన తదితరులు పాల్గొన్నారు.



ఇందిరా పార్కు వద్ద నిర్వహిస్తున్న ఆటోడ్రైవర్ల ధర్నాలో మాట్లాడుతున్న ఇనాయత్ అలీబాక్రి

జిల్లాల ఆటోలకు అనుమతులు ఇవ్వొద్దు

కవాడిగూడ, , సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : జీహెచ్‌ఎంసీ పరిధిలో తెలంగాణ జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన ఆటోలకు అనుమతులు ఇవ్వొద్దని, ఉచిత బస్సు పథకంతో ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఐఎల్‌డబ్ల్యుఎఫ్ వెల్ఫేర్ ఫెడరేషన్ చైర్మన్ మీర్ ఇనాయత్ అలీబాక్రి డిమాండ్ చేశారు. గురువారం ఇందిరా పార్కు వద్ద ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. 12వేల జీవన భృతిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లపై ఆర్టీవో, ట్రాఫిక్ పోలీసుల వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు ధర్నాలో ఫెడరేషన్ అధ్యక్షుడు అక్రమ్ ఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ మజీద్, ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యాహక్కు చట్టం అమలు చేయాలి

కవాడిగూడ , సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో విద్యాహక్కు చట్టం అమలు చేయాలని బహుజన ప్రజాశక్తి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2009లో ఆర్టీఇ ఎడ్యుకేషన్ యాక్టు ప్రకారం 14 సంవత్సరాల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలన్నారు. బహుజన ప్రజాశక్తి తెలంగాణ రాష్ట్రం, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల హక్కుల ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో గురువారం ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలో విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, బహుజన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యావ్యవస్థపై 25శాతం నిధులు ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని తదితర డిమాండ్‌లు నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపి, బహుజన ప్రజాశక్తి రాష్ట్ర నాయకులు సీహెచ్ రమేష్, నాయీబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాలకృష్ణ, ఎంఆర్‌పీఎస్ నాయకులు విష్ణు, నర్సింగ్, మహేందర్, యాదగిరి, వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అలరించిన 'బాలు పాటకు బ్రహ్మరథం'

చిక్కడపల్లి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కళారవిందం ఆధ్వర్యంలో గురువారం రాత్రి త్యాగరాయగానసభలో నిర్వహించిన బాలు పాటకు బ్రహ్మరథం కార్యక్రమం శ్రోతలను విశేషంగా ఆకట్టుకుంది. గాయనీగాయకులు రామ్‌కుమార్, భార్గవినాగరాజులు ఈసందర్భంగా బాలసుబ్రహ్మణ్యం పాటలను మధురంగా ఆలపించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాల్గొన్న వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు, ఎస్‌బిఐ మాజీ ఏజీఎం త్రినాథరావులు ఈసందర్భంగారామ్‌కుమార్, భార్గవినాగరాజును సన్మానించారు.

అక్కినేని- ఇట్‌క్లా పురస్కారాల ప్రదానం

చిక్కడపల్లి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఇట్‌క్లా సంస్థ ఆధ్వర్యంలో గురువారం త్యాగరాయగానసభలో అక్కినేని- ఇట్‌క్లా విశ్వతెలుగు వెలుగు పురస్కారాల ప్రధానసభ ఘనంగా జరిగింది. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. కె. ధర్మారావు పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రఖ్యాత మిమిక్రీ కళాకారుడు మిమిక్రీ శ్రీనివాస్, ప్రముఖ గాయకుడు, 12 సంగీత వాయిద్య కళాకారుడు వినోద్‌బాబులను సత్కరించారు. ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి పురస్కారాలు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వేలాది ప్రదర్శనలతో లక్షలాది మంది ప్రేక్షకులను అలరించిన శ్రీనివాస్, వినోద్‌బాబులు అభినందనీయులన్నారు. సినీనిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, రైల్వే పూర్వ జీఎం సి. రామకృష్ణ, మద్దాళి రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

'బతుకమ్మకుంటకు వీహెచ్ పేరు పెట్టాలి'

నల్లకుంట, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : బతుకమ్మకుంటకు మాజీ ఎంపీ వి.హనుమంతరావు(వీహెచ్) పేరు పెట్టాలని టీపీసీసీ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ కట్టెల సుభాష్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం హైదర్‌గూడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బతుకమ్మకుంట కోసం అవిశ్రాంతంగా వీహెచ్ పోరాడారని కోరారు. ఈ సందర్భంగా బతుకమ్మకుంట పునరుద్ధరణ, సుందరీకరణకు సహకారం అందించిన హైడ్రా కమిషనర్ రంగానాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బతుకమ్మకుంటలో జరిగే బతుకమ్మ వేడుకలకు మహిళలు శుక్రవారం సాయంత్రం పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.


కమలానెహ్రూనగర్‌లో మంగళగౌరీ అలంకరణలో దర్శనం ఇస్తున్న అమ్మవారు


చిక్కడపల్లి: చిక్కడపల్లి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంజీవయ్యనగర్‌లో...


భోలక్‌పూర్ రంగానగర్‌లో దుర్గామాతకు పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరులు - ముషీరాబాద్, ఆంధ్రజ్యోతి.


లోయర్ ట్యాంక్‌బండ్‌లోని కట్టమైసమ్మ ఆలయంలో కాత్యాయని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు - కవాడిగూడ, ఆంధ్రజ్యోతి

విశేష అలంకరణల్లో అమ్మ దర్శనం


చిక్కడపల్లిలో మహాలక్ష్మి అవతారంలో దర్శనం ఇస్తున్న అమ్మవారు

శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తులు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆలయాలు, మండపాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. గురువారం ఆయా చోట్ల అమ్మవారు మహాలక్ష్మిగా, మంగళగౌరీదేవిగా తదితర రూపాల్లో దర్శనమిచ్చారు. అమ్మ దివ్యమంగళ రూపాలను దర్శించికొని భక్తులు తరలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయా చోట్ల అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.

-ముషీరాబాద్, రాంనగర్ జోన్ బృందం


చిక్కడపల్లి : గాంధీనగర్ డివిజన్ వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో పూజలు నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నేత శ్రీనివాస్‌రావు, న్యాయవాది ఇ. సాయి తదితరులు


రాంనగర్: అంబర్‌పేట శ్రీమహంకాళి ఆలయంలో కుంకుమార్చనలు చేస్తున్న మహిళలు


తిలక్‌నగర్‌లో ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న కార్పొరేటర్ యాకర.అమృత తదితరులు


వివేక్‌నగర్ ఆంజనేయస్వామికి 100 గ్రాముల గోల్డ్‌క్రౌన్‌ను అందజేస్తున్న భక్తుడు దామోదర్‌దాస్, చిత్రంలో జానకీ సుధాకర్, ఈవో మాచర్ల దేవనాథం, ధర్మకర్తలు తదితరులు


నల్లకుంటలో అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్న కావ్యకిషన్‌రెడ్డి


ముషీరాబాద్‌లో అమ్మవారికి పూజలు చేస్తున్న ముషీరాబాద్ బీఆర్‌ఎస్ నాయకుడు శివముదిరాజ్, దేవాదాయ శాఖ ఈవో మహేందర్ కుమార్


ముషీరాబాద్ మహంకాళి దేవాలయంలో దుర్గామాతకు కుంకుమార్చన పూజలో మాజీ కార్పొరేటర్ ఎడ్ల భ్యాగలక్ష్మి హరిబాబు


ముషీరాబాద్‌లోని దుర్గామాత మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న మండప నిర్వాహకులు


పార్శిగుట్టలో పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ యువనాయకుడు ముఠా జైసింహా, నాయకులు అకుల అరుణ్ కుమార్, దీన్‌దయాల్‌రెడ్డి, శ్రీనివాస్

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

కవాడిగూడ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, న్యాయవాదులకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను వెంటనే అందజేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. గురువారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో తెలంగాణ జూనియర్ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల వంశీకృష్ణ ఆధ్వర్యంలో న్యాయదీక్ష నిర్వహించారు. రాజ్యసభసభ్యుడు ఆర్ కృష్ణయ్య, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, జస్టిస్ చంద్రకుమార్‌లు హాజరై దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జూనియర్ న్యాయవాదులకు ప్రతినెలా 15వేల స్టైఫండ్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయవాదులందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు అందజేయాలని కోరారు. అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల వంశీకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వం స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నాయకులు వేముల రామకృష్ణ, బీసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, న్యాయవాదులు తులసి రామ్, గిరీష్, శ్యామ్, సూర్య, సురేష్‌కుమార్, మహేంద్, నరేష్, నవీన్, సత్యనారాయణ పాల్గొన్నారు.


కవాడిగూడ: న్యాయదీక్షలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, మాజీ ఎంపీ హనుమంతరావు, జస్టిస్ చంద్రకుమార్

సీఎం.. ఈ సమస్యను పట్టించుకోవాలి : ఆర్.కృష్ణయ్య

రాంనగర్ : నిరుద్యోగులతో ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేశామని చెబుతున్న సీఎం ఈ సమస్యను ఎందుకు పట్టించుకోవడం లేదని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. నిరుద్యోగ సమస్యపై నిరుద్యోగి అశోక్ తెగించి కొట్లాడుతున్నారని అన్నారు. దీక్ష చేస్తున్న అశోక్‌కు ఏం జరిగినా ప్రభుత్వానిదే బాధ్యత అని హెచ్చరించారు. గురువారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అశోక్ దీక్షకు మద్దతు తెలపాలని ఆర్.కృష్ణయ్యను ఆయన భార్య సునీత కలిశారు.

దీన్‌దయాళ్ ఆశయాలను కొనసాగిద్దాం

కవాడిగూడ , సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : పండిట్ దీన్‌దయాళ్ ఆశ యాలకనుగుణంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని ఎంపీ డాక్టర్ కె లక్ష్మణ్ సూచించారు. దీన్‌దయాళ్ జయంతిని పురస్కరించుకొని గురువారం కవాడిగూడ డివిజన్ మోతీలాల్ నెహ్రూనగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ రచనశ్రీ,బీజేపీ నేతలతో కలిసి లక్ష్మణ్ హాజరై దీనదయాళ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. మోతీలాల్‌నెహ్రూనగర్‌లో స్వచ్ఛభారత్ నిర్వహించారు. కార్పొరేటర్ జి రచనశ్రీ, బీజేపీ నేతలతో కలిసి డాక్టర్ కె లక్ష్మణ్.. బస్తీలో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు పాల్గొన్నారు.

రాంనగర్, ఆంధ్రజ్యోతి: పండిట్ దీన్‌దయాళ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. గురువారం దీన్‌దయాళ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మరొక కార్యక్రమంలో దీన్‌దయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఎంపీ డాక్టర్ కె లక్ష్మణ్ కూడా నివాళులు అర్పించారు. కార్పొరేటర్ కె.రవిచారి తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): అట్టడుగు వర్గాల సంక్షేమానికి పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఎంతో కృషిచేశారని ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియా నవీన్ గౌడ్ కొనియాడారు. గురువారం ఆయన జయంతి సందర్భంగా బీజేపీ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు కంచి ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై దీన్‌దయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ నవీన్ గౌడ్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ముదిరాజ్, బీజేవైఎం నగర కార్యదర్శి అనిల్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

నల్లకుంట, ఆంధ్రజ్యోతి: దీన్‌దయాళ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ పోలింగ్ బూత్ 41 అధ్యక్ష, కార్యదర్శులు ఏడెల్లి రామ్, ఏడెల్లి రాజుల ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు.


దీన్‌దయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎంపీ కె లక్ష్మణ్, కార్పొరేటర్ రచనశ్రీ తదితరులు


నివాళులర్పిస్తున్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ


నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ ఉమాదేవి, రమేష్ యాదవ్


ఎంసీహెచ్ కాలనీలో పండిట్ దీన్‌దయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కార్పొరేటర్ సుప్రియా నవీన్ గౌడ్, బీజేపీ నేతలు -బర్కత్‌పుర, ఆంధ్రజ్యోతి


బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో దీన్ దయాళ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పిస్తున్న గౌతంరావు, ఉమాదేవి, అమృత -బర్కత్‌పుర, ఆంధ్రజ్యోతి

ఘనంగా ప్రపంచ ఫార్మాసిస్ట్ డే

బర్కత్‌పుర, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఫార్మాసిస్ట్ దినోత్సవం సందర్భంగా నల్లకుంటలోని ఫివర్ ఆసుపత్రిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫీవర్ ఆసుపత్రి ఆడిటోరియంలో తెలంగాణ ప్రభుత్వ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. మెడికల్ జేఏసీ తెలంగాణ చైర్మన్ డాక్టర్ బొంగు రమేష్, అసోసియేషన్ అధ్యక్షుడు బత్తిని సుదర్శన్ గౌడ్, అసోసియేట్ అధ్యక్షుడు జాలిగామా అశోక్, ప్రధాన కార్యదర్శి జె. సురేష్ కళ్యాణ్, కోశాధికారి జి. యాదయ్య తదితరులు మాట్లాడారు. వైద్య వృత్తిలో ఫార్మాసిస్ట్‌ల పాత్ర చాలా కీలకమైనదన్నారు. సరైన చట్టాలు తీసుకువచ్చి ఫార్మాసిస్ట్ రంగాన్ని మరింత పటిష్టం చేయాలని కోరారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫార్మాసిస్ట్ 732 పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, 104 సిబ్బందికి ఆరు నెలల బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కత్తి జనార్దన్, పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ శ్యామ్‌సుందర్, శ్రీధర్ రెడ్డి, భాస్కర్, సెల్వరాణి, పద్మజాదేవి, సౌమ్య, కుమారాచారి, భాస్కర్‌రావు, లింగమూర్తి, ఉప్పు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


బతుకమ్మ వేడుకల్లో జాహ్నవి కళాశాల విద్యార్థినులు, ఉపాధ్యాయులు

వైభవంగా బతుకమ్మ వేడుకలు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): జాహ్నవి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాగ్‌లింగంపల్లి శాఖలో నిర్వహించిన వేడుకలో సంస్థ వైస్ చైర్మన్ లక్ష్మీతోపాటు ప్రిన్సిపాల్స్, ఇన్‌చార్జీలు, అధ్యాపకులు సిబ్బంది, విద్యార్థినులు ఆడిపాడారు. కార్యక్రమం విజయవంతం కావడంపై విద్యార్థులకు, సిబ్బందికి జాహ్నవి గ్రూప్ చైర్మన్ పరమేశ్వర్ అభినందనలు తెలిపారు.

కేటీఆర్‌ను కలిసిన బీఆర్‌ఎస్ నేత

ముషీరాబాద్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ముషీరాబాద్‌కు చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు గురువారం కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపడుతున్న పార్టీ కార్యక్రమాలను ఆయనకు తెలిపారు. స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రతీకార్యకర్త అంకిత భావంతో పని చేయాలని కేటీఆర్ సూచించినట్లు శ్రీనివాస్‌రావు తెలిపారు.


కేటీఆర్‌ను కలిసిన బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీనివాస్‌రావు

వైద్యుల సేవలు ఎనలేనివి

ముషీరాబాద్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వ వైద్యులు అందిస్తున్న సేవలు ఎనలేనివని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, హిదాయత్ వెల్ఫేర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మహ్మద్ షాహెద్ అన్నారు. ముషీరాబాద్, భోలక్‌పూర్ యూపీహెచ్‌సీల ఆధ్వర్యంలో స్వస్త్ నారీ, స్వశక్త్ పరివార్ అభియాన్ పేరిట వారం రోజులుగా ప్రభుత్వ వైద్యాధికారులు వివిధ రకాల వ్యాధులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య శిబిరాలు నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు. పఠాన్‌బస్తీలోని బహదూరియార్ జంగ్ హాల్‌లో ఇదాయత్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి తదనంతరం డాక్టర్లను సన్మానించారు.

హుండీ ఆదాయం రూ. 1.27 లక్షలు

కవాడిగూడ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): దోమలగూడ హనుమాన్ దేవాలయ హుండీ ఆదాయం ఆరు నెలలకు లక్షా 27వేల 108 రూపాయలు వచ్చినట్లు దోమలగూడ హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ కేఆర్‌కే ప్రసాద్ తెలిపారు. గురువారం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ బీ సురేఖ, ఆలయ ఈవో దేవనాథం సమక్షంలో ఆలయ కమటీ సభ్యులు ఆలయ హుండీలు తెరిచి లెక్కించారు.